
# వైకుంఠపాళి

**మధిర భానుమూర్తి**

క్రిటకిట లాడుతున్న జనంతో రైలు ప్లాటు ఫారం మీదికి వచ్చి ఆగింది. ఊచలు పట్టుకుని వేళ్ళాడే వాళ్ళ సంఖ్య లోపల ఉన్నవాళ్ల సంఖ్యలో సగానికి సగమేనా ఉంటుందంటే అతిశయోక్తి కాదేమో! "శరుసవరుసగా మూఢమి వచ్చి మధ్యన దిగడ్డ కొద్దిరోజుల్లోనూ ముహూర్తాలుంటే ఇల్లాగే తగులెడతాయి ప్రయాణాలు!..." అన్నాడొక శిష్టుడు-రైలులోకి జొరబడటానికి తాను చేసిన ప్రయత్నమంతా వృధా అయినదని గ్రహించినవాడై.

"మండిపోతుంది? కలికాలం! మడి, మైల, అంటు, శొంఠూ అంటూ ఏమీ లేవుగదా! ఏంచేసాం? ఊఁ!— కానియ్యండి! సర్వం జగన్నాథం అని అన్నారుగా!..." అని ఒక్క పొడుం పట్టుపట్టి, ఒకకొపని ఇత్తడిచెంబు, మరొకకొసని తన పంచి కట్టుకట్టిన నీరుకావిరంగు అంగవస్త్రాన్ని చంకలో భద్రపరుచుకుని, మోచేతులతో లోపలికి త్రోవచేసుకుంటూ పెట్టెలో నిలబడిఉన్న జనసమూహాన్ని ఇటూ, అటూ సరుబాటుచేసి వారిలో కలిసిపోయాడు మరొక సదాచార సంపన్నుడు.

ఇంతలేని గొడవలుగా ఉన్నప్పుడు తనంతటివాడు కూడా ఈ కీచులాటల్లో ఇరుక్కుని బాధపడటం అవివేకమని గ్రహించినవాడై, రైల్వేలో పనిచేస్తున్న తన దూరపు బంధువు యొక్క పేరు చెప్పినంత మాత్రాన తనకు గార్డుపెట్టెలోకి తప్పకుండా ప్రవేశం



జెరాడ్
రేడియో
జెరాడ్ ఎలెక్ట్రానిక్ ఇండస్ట్రీస్.
17, మౌంట్ రోడ్, మద్రాసు-7.


లభించగలదని, అలా సుఖంగా ప్రయాణం చెయ్యటమే తన కర్తవ్యమని నమ్మిన మహామేధావి ఒకడు సరాసరి గార్డు దగ్గిరికి వెళ్లి తనకుల, గోత్ర నామాదులు ఏకరువుపెట్టగా, ఆ గారు ఆ వ్యక్తిని చీదరించుకుని "ఫో! ఫోవయ్యా! అందరూ రైలు వాళ్ళకి చుట్టాలే? కానిదెవరు? ఇహ నీపాటికి వెళ్ళు!..." అని కసిరాడు. దాంతో మనవాడి ముఖకవళికలు మారిపోయి, అదోకలా అయి, తన అవస్థని కళ్ళారా చూసి, తనని అననూ నిననూ ఆ గారు మాట్లాడిన మాటలు ఎవరైనా చెవులారా విన్నారేమోనని నాలుగు వైపులా చూసి, తనని తనే సంబాళించుకుని, తిన్నగా జనసమూహంలో కలిసిపోయి, విధిలేక ఒక ఊచపుచ్చుకుని వేళ్ళాడటానికి నిశ్చయించుకున్నాడు.

పరిస్థితి ఇంత విషమంగా ఉండటం చేత నేను, నా మిత్రుడు రంగడు కలిసి మా టిక్కెట్లని వెంటనే సెకండుక్లాసులోకి మార్చుకుని ఆ పెట్టెదరికి జేరాము. అప్పటికి గాని మాకు దాని పరిస్థితి తెలిసిందికాదు. థర్డుక్లాసు పెట్టెలయితే ఒకటి కాకపోతే మరొకదాంట్లోనయినా ఎక్కవచ్చునుగాని ఈ సెకండుక్లాసుపెట్టె ఆరోజు ఒక్కటే ఉన్న కారణంగా ఇక్కడ ఆ అవకాశం కూడా లేదు. అసలు లోపల ప్రవేశించగలమనే ఆశకూడా లేదు. అలాగనిపోని మరొక థర్డుక్లాసు పెట్టెలోకి ఎక్కుదామా అంటే బొత్తిగా మనస్కరించటం లేదు. అయినకాడికి బోలెడంత డబ్బు చెల్లించుకుని, తీరా సెకండు క్లాసు టిక్కెట్టుకుని థర్డుక్లాసులో కూచోవటంకంటె తెలివితక్కువ పని మరొకటి కనిపించలేదు మాకు అప్పట్లో ...అదికాక, సెకండు క్లాసులో అయితే నిలువుకాళ్ళమీద ఘంటల తరబడి నిలబడా మాకు అంతబాధ కనపడదుగాని, సొమ్ము చెల్లించాక థర్డుక్లాసులో శుభ్రంగా కూచోటానికేకాకుండా పడుకోవాల్పటానికి కూడా చోటుంటేమాత్రం అది మాకు మనస్కరిస్తుందా? అలా కూచుంటే మాకు మనశ్శాంతి ఉంటుందా? అందుచేత మేం ఇద్దరం చేయదగినంతవరకూ మానవ ప్రయత్నమంతా చేసి ఎలాగో ఒకలాగు ఆ సెకండుక్లాసు పెట్టెలోకి ప్రవేశించటమనే ఘనకార్యాన్ని తప్పకుండా సాధించి తీరాలనే దృఢనిశ్చయంతోటి కార్యసాధనకు దిగాం — ఆ మాటకు వస్తే ఆ పరిస్థితుల్లో ఉన్నవాళ్ళెవరైనా అలాగే చేస్తారు. మీకు నమ్మకం లేకపోతే ఈసారి ప్రయాణం చేసేటప్పుడు చూడండి!... థర్డుక్లాసు పెట్టెలు నిజంగా ఖాళీగా ఉంటె మేం ఏంచేస్తుమన్న ప్రశ్న రాదు. మేం టిక్కెట్లు మార్చుకోవటానికి అవి ఖాళీగా లేకపోవటమే కారణం గనక ... కాని ముందే సెకండుక్లాసు టిక్కెట్లు కొనుక్కున్నవాళ్ళ విషయంలో నే చెప్పిన సంగతి మరీ పచ్చినిజం!

సరే! ఎలాగైతేనేమి, మేమూ పెట్టెలో ప్రవేశించాము. మాదగ్గర సామానేమీ లేదుగనక ఇది సాధ్యమైందనుకోండి! అక్కడికీ మొదట ఒక్క కాలు ఫుట్ బోర్డు మీద వెయ్యనివ్వమని బ్రతిమాలి అది అయిన తర్వాత రెండవ కాలు ఆన్చి, అప్పటికి కుమ్మంలో ఉన్న వారిని కొంచెం లోపలికి వెళమన్నాం. వాళ్ళకి కోపం వచ్చి 'అసలే చోటులేక ఛస్తుంటె ఇంకా లోపలికి తోస్తారేమిటయ్యా?...అంతగా కాలనుంటే పైన వెళ్ళండి..." అని కొంచెం ప్రక్కకి ఒత్తిగిలా డొకాయన — మేం ఎలాగూ వెళ్తాం గదా అనే ధీమాతో.

ఇంతకంటె మంచి అనువు మళ్ళా కాదని, ఆయన ఇచ్చిన కొద్దిపాటి సందులోంచి, మా శరీరాలను క్షణకాలం పాముల్లాంటి శరీరాలుగా మార్చి వేసి, లోపలికి ప్రవేశించాం.

అయితే లోపల మాత్రం ఖాళీ ఉందా? అక్కడంతా ఒక దానిమీద ఒకటిగా పేర్చబడ సామాను, ఆ సామాను మీదనే తిరకలుగా కూచున్న జనసమూహం, కేవలం మానవులు మాత్రమే కూచోటానికి ఉద్దేశించి తయారు చేయించిన బల్లలమీద మందుగుగు వొప్పున కొండొకచో ఎక్కువ మించియున్న కూచున్న జనం, బల్లల మధ్య ఖాళీల్లో క్రిక్కిరిసిపోయి నిలబడ్డ జనం...ఇలాగ పెట్టె చాలాగందరగోళంగా

ఉంది.

ఇంతలో మా రంగడి కాలికి ఉన్న నాడాల బూటు ఎగిరి స్వరం ద్వారాల వరకు తీసుకువెళ్ళి వదిలిపెట్టించేసరికి ఆయన "ఏమయ్యా! కాస్త మంచీ చెడ్డా తెలియక్కరేదూ? ఈ ప్రయాణానికి నాడాల బూటు ఎక్కడ తక్కువవుతుందోనని తొడుక్కువచ్చావా?— నాయన్నా?— నా ప్రాణాలు తీసేందుకా?..." అంటున్నాడు పాదాన్ని రెండు అరిచేతులతోను పట్టుకుంటూ. మావాడు వెంటనే ఆయన్ని క్షమించమని బతిమాలేసి, ఇహమీదట ఈ ఒక్క తిట్టవరస చీవాట్లుపెట్టి, వరుసగా శాపాలు కురిపిసుంటే నేను వాడిని రక్షించలేకపోయేవాడిని. ఇంతకీ మేం ఆరోజున లేచిన వేళ మంచిది!...

ఇకమీదటనైనా ఇటువంటి ప్రమాదం జరక్కుండా ఉండాలంటే మావాడిని తగు మాత్రపుచోటుచూసి అక్కడ కూచోబెట్టటమే శ్రేయస్కరమని ఆలోచించి, అటువంటిచోటు ఎక్కడేనా దొరుకుతుందేమోనని నాలుగువైపులా చూశాను.

అంతలోనే మరోక కెరటంలాగ వచ్చి నా వెనకనున్న వారంతా నామీదపడితే, నేను మర్యాద మండిపోను! ఇప్పుడింతమర్యాద ఎక్కడనుంచివచ్చింది! అయినా, ఈ సామానులో ఏఒక్కటేనా పెట్టేమాత్రం చోటేఉంటే అందులో నలుగురైదుగురు సర్దుకుని కూచోకపోయారా? వీడు ఏమైనా అమాయకుడా? కాకపోతే మాంఛిఘరానా పద్దా?...ఏదీ తేలలేదు.

ఏమైతేనేం? చాలా తెలివైనవాడని చెప్పాలి! నేను ఇలా ఆలోచిస్తుండగా వాడు నిక్షేపంలాగ కొందరిని బతిమాలి, మరి కొందరిని డబాయించి, సామానంతా అక్కడా అక్కడా పరేశాడు. కూచుని



రైల్లో గాని, మరో రైల్లోగాని, ఆయనను గాని, ఆయనతోడి ప్రయాణీకుణ్ణి గాని, మరెవరినైనాగాని అటువంటి హింసపెట్టనని హామీఇచ్చినవాడే బుద్ధిమంతుడనిపించుకున్నాడు. ఒకగండం తప్పినందుకు నేనూ సంతోషించాను. మా అదృష్టం బాగుండి మావాడి కాలు ఒక మగవాడిపాదంమీద పడింది గనక గాని, అదే ఆ ప్రక్కనేఉన్న ఆడకూతురు కాలుమీద పడ్డట్టయితే మాపని ఆ పరమాత్ముడికి ఎరుక! ఆవిడ మావాణ్ణి కూడా తూలి ముందు వాళ్ళమీదపడ్డాను. ఇంత స్వల్పవ్యవధిలో ఏమంత ప్రమాదం వచ్చిపడిందా అని చూస్తినిగదా ఎవరో ఒక మనిషి మానవ మస్తిష్కాలమీదనుంచి తన సామానుయావతూ రవాణాచేసూ జబరదస్తీగా లోపలికి ప్రవేశించి, అందరికీ తలోక సామాను అందించి "కొంచెం ఖాళీగా ఉన్నచోట పెట్టండి!" అని బతిమిలాడుతున్నట్టుగా అన్నాడు.

నాకు ఒళ్ళుమండిపోయింది. విడి ఉన్నవాళ్ళని ఒక్కసారి లెమ్మని ఒక పెట్టె పెట్టి దానిమీద కూచోమని. ఇంకొందరిని మంచిమాట చేసుకుని బల్లక్రిందకి కొంత సామాను గెంటి...ఇలాగ మొత్తానికి పరిచి, లేచి నుంచుని, కూలివాడికి డబ్బిచ్చి "హమ్మయ్య!" అంటూ ముఖం రుమాలుతో తుడుచుకుని పెట్టె అంతా కలియజూచాడు. రైలు ప్రయాణం - అందులోనూ ఈ రోజుల్లో - చెయ్యటానికి ఆ మాత్రం 'ఇది' గనక లేకపోతే ఏమీ లాభం లేదని

# ★ ధైర్యే సాహసే.... ★

శాలలో నేను అనుకుంటూ ఉండగా "అదేమిటి? ఆ బెంచీమీద ఇద్దరే ఉన్నారా? ఇంకా ఎవరేనా ఉన్నారా?" అని నన్నడిగాడు — మాకు కొంచెం ఎడంగా ఉన్న ఒక బెంచీని చూపిస్తూ.

వాడికన్నా ముందు రైల్లో ప్రవేశించానే కాని నామాపు ఇంకా అంతవరకూ వెళ్ళనే లేదు. తీరా చూస్తేనిగదా, దానిమీద ఒక పురుషుడు (సుమారు 30 సం॥ లు) ఒక స్త్రీ (సుమారు 22 సం॥ లు) మాత్రమే ఉన్నారు. ఇందాకటినుంచి ఈ విషయమే గమనించనందుకు నన్ను నేనే నిందించుకున్నాను. నాతోపాటు ఆ గేటుదగర నిలబడిఉన్న జనం యావన్మంది అటువైపు చూశారు. అంతలో రైలు కదిలింది. అది ఒకందుకు మంచిదే ననుకున్నాను - ఇంకా కాస్సేపు రైలు అక్కడ ఆగితే కనీసం ఇంకొక పదిహేను జనాభా అయినా మా పెట్టెలోకి జొరబడే వారుగదా అని...

"నడవండి! ముందుకి నడవండి! కొందరు ఆ బల్లమీద సర్దుకుంటే మిగిలినవాళ్ళకి కాస్త జాగా అయినా వస్తుంది!..." అన్నాడు జబర్దస్తీ ఆసామీ.

"అహాఁ! అలాగా! అయితే ముందు మీరు వెళ్ళి కూచోండి! మీ వెనకాల మేమూ వస్తాం!..." అన్నాడు మరొకడు.

"అలాగే!...కాని..." అంటూ నీళ్ళు నమిలాడు జబర్దస్తీ ఆసామీ.

"ఆఁ! అదే మరి! లేకపోతే ఇందాక నే కూచుందుం... ఈ మాత్రం తెలివి లేక కాదు!... అన్నాడు రెండో వాడు - తన తెలివి తేటలను చూపిస్తున్నట్టు. దాంతో మొదటివాడు కిక్కురుమనకుండా ఉండిపోయాడు.

ఎవడైనా ఒక్కడు సాహసంచేసే మిగిలినవాళ్ళంతా వాడి అడుగుజాడలలో పోవటానికి సిద్ధంగా ఉన్నారు.

"బెజవాడనించి చూస్తున్నాను. అలాగే ఉన్నారు వాళ్ళు...ఎవ్వరూ ఆ బల్లకి దగరగానైనా వెళ్ళలేదు-అదేం చిత్రమో!..." అన్నాడు ఒక ఇరుకు బెంచీమీద కూచుని ఉన్న వ్యక్తి ఒకడు.

"రిజర్వు చేసుకున్నారేమో?" అని ఒకాయన అన్నాడు.

"సెకండు క్లాసని ఇప్పుడంటున్నా, ఇది పూర్వపు ఇంటర్ క్లాసేగా! దీనికి రిజర్వేషనేమిటి?" ఒక గొప్పపాయింటు అడిగినట్టు ముఖం పెట్టాడు మరొకాయన.

"మీరింకా పూర్వకాలపుమాటలే చెప్తున్నారు! ఇప్పుడు థర్డ్ క్లాసుకి కూడా రిజర్వేషను ఉన్నాయి-తెలుసా?..." అని తనకు రైల్వేరూల్సుతోగల పరిచయాన్ని ప్రచారం చేశాడింకొకడు.

"ఏమండోయ్! నేనొక్కమాట చెప్తాను. వినండి!...ఎంత రిజర్వేషనైనా, ప్రజలంతా ఇంతఇదిగా ఇబ్బందిపడుతున్నప్పుడు ఆరుగురైనా కూచోదగిన ఆ బల్లమీద వాళ్ళిద్దరూ సుఖంగా కూచోవటం సహించరానిది. పైగా ఇది పట్టపగలాయె! రాత్రులప్పుడైతే పోనీ నిద్రపోతారనుకోవచ్చును..." అన్నాడు అభ్యుదయవాదియైన రాజకీయ వేత్తలాగ మరొకడు.

ఇలాగ ఎవరికితోచినట్టు వారు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాని ఫలితంమాత్రం శూన్యం. వారికుపురికి వినిపించేటంత బిగ్గరగా వీరంతా మాట్లాడుతున్నా గాని, వారు ఇవేమీ పట్టించుకోకుండా తమ ధోరణినే ఉండిపోయారు.

ఆ బల్లమీద బెడింగుపరిచి దిండు అమర్చుకుని వారు కూచున్నారు. ధోరణిచూస్తే భార్యాభర్తలలాగే ఉన్నారు. అందులోనూ కొత్తగా పెళ్ళయిన జంటలాగే ఉన్నారు. పిల్లా మేకా మొదలైన బాదరబందీ లేమీ లేవు. ఆయనేమో కిటికీకి దగరగా కూచున్నాడు ఎడమచేతిక్రింద దిండ్లు పెట్టుకుని. ఆయనకు కుడిచేతివైపుగా ఆమె కూచునిఉంది. కుడిచేతిక్రింద దిండ్లు పెట్టుకుని. ఇవిగాక ఒకచిన్న టాయిలెట్ పెట్టె, చిన్నప్లాస్టిక్ బుట్ట (షాపింగ్‌కు పనికి వచ్చేది)కూడా సుఖాసీనులయి ఉన్నాయి. ఎవరైనా అబలని సమీపిస్తే మొట్టమొదట ఆమె తటస్థపడుతుందన్నమాట. సాహసించి అబలమీద కూచోబోతే ఆమె ప్రక్కనే కూచోవలసి వస్తుందన్నమాట. అక్కడనున్నవారిలో చాలమంది సుమారుగా ముప్ఫయిఏళ్ళ వయస్సుగలవారే. ఒకళ్ళిద్దరు ఏభైఏళ్ళు పైబడ్డవాళ్ళు కూడా ఉన్నారు. చూస్తూ చూస్తూ అందరిముందు 'తిరుగునమస్కా' అంటూ వెళ్ళి ఆ అడకూతురు ప్రక్కని దరికల బసటానికి—(అలా చెయ్యటం మనసంప్రదాయం కాదు గనక)—వయస్సులోఉన్న వాళ్ళెవరూ సాహసం చెయ్యలేదు. ఆ ఉన్న ఒకళ్ళిద్దరు ముసలివాళ్ళున్నా అటువంటి ప్రయత్నం చెయ్యలేదు. వాళ్ళు చెయ్యనప్పుడు మా మాట వేరే చెప్పాలా? నిజానికి ఎవరూ కూచోలేదు గనుక గాని, తీరా ఒకడు ఎవడైనా సాహసించి కూచున్నట్టయితే ఆ పెట్టెలోని జనమంతా ఒక్కసారిగా వాడిమీద విరుచుకుపడరూ—కౌటకుక్కలాగ?...అందుచేతనే ఆ బల్ల అలాగే వుండిపోయింది.

పోనీ ఇంపరు ఇన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారుగదా అని ఆ భర్తగాడు ఇతలవైపుకి కూచుని, భార్యామణిని కిటికీకి దగ్గరగా కూచోబెటినా ఎలాగో త్రోవచేసుకుని వెళ్ళికొందరైనా కూచుని ఉండేవారు. కాని ఆ దంపతులకి అసలు అటువంటి అభిప్రాయం ఉంటేగదా? వాళ్ళ సౌఖ్యమేదో, వాళ్ళ ధోరణేదో, వాళ్ళ లోకమేదో వాళ్ళది. అంతేకాని అదొక రైలుబండి అని, అందులో వారితోపాటు మరికొందరు ప్రయాణం చేస్తున్నారని తమ ప్రతి కదలిక అక్కడి వారందరి దృష్టిలను ఆకర్షిస్తుందని, తమ ప్రవర్తన చూపరులకు ఏవగింపు కలిగిస్తోందని వారికుపురికి ఏమాత్రమూ స్ఫురించినట్టు తోచదు.

'అతని' చొక్కామీద ఇంజనువదిలిన పొగలోనుంచి రాలిన బొగ్గు కణాన్ని 'ఆమె' తన మునివేళ్ళతో దులిపితే ఆ స్వల్ప సౌఖ్యానికే మైమరచి మహదానంద భరితుడవుతున్నాడతను. సృష్టిలోకల్లా అతడొక్కడే మహామేధావి, జ్ఞాని, సర్వజ్ఞుడు అన్నట్టుగా ఆమె అతన్ని అనేక విషయాలను గురించి ప్రశ్నిస్తే, ఆమె గొంతులో మోహనమురళీ ధ్వనులు వగైరా లన్నీ వినిపించి ఇంతటి విషయ పరిజ్ఞాన తృష్ణగల శ్రీమతిని తనకు ప్రసాదించినందుకు ఆ జగన్నాటక సూత్రధారియైన పరమేశ్వరునికి అరమోడ్పు కనులతో శ్రద్ధాంజలి సమర్పించి తన కృతజ్ఞత తె[illegible]యపరుచుకుంటున్నాడతడు. అతని నోటివెంట వచ్చే మాటలను శ్రద్ధగా వింటోందామె. ఆమె నవ్వితే నవరత్నాలు, మాటాడితే మంచి ముత్యాలు రాలుతాయని వాటన్నింటిని సేకరించే ప్రయత్నంలో నిమగ్నుడయి ఉన్నాడతను. ఆమెకు అతని తోటిదే లోకము. అతనికి ఆమె తోటిదే లోకము. ఆ బల్లమీద


కలాపి
టాల్కం పౌడరు

రెండు కొత్త ప్యాకింగులలో దొరుకును.
టిన్ను రు. 2-25
కార్డుబోర్డు బాక్సు రు. 1-5
కలాపి ఇండస్ట్రీస్, బొంబే 2.

వారిద్దరి ఉన్నంగున వారిరువురి మధ్యనున్న కొద్ది అంగుళాల దూరాన్ని కూడా ఎడబాటులాగ భావించి అది భరించలేక ఆమె అతని వైపుకు అతడామె వైపుకు మోచేతులపై వ్రాలి ఒకరికొకరు తగులుతూ, కులుకుతూ ప్రపంచం దృష్టిలో కేవలం నిరుపయోగము వారి దృష్టిలో అత్యంత ప్రాముఖ్యముగల విషయాలపై మాటాడుకుంటున్నారు వారు.

వారి పరస్పర ప్రేమాభిమానాలు, అన్యోన్యమైన దాంపత్య వైభవము చూస్తే అసలు అటువంటప్పుడు ఆ బల్లమీద మరొకరు కూచోవాలనుకోవటం కూడా పాపమే ననిపిస్తుంది. అలాగ చెయ్యటంవల్ల వారికి ఇబ్బందిగా ఉండవచ్చు ననే భయంతో.

అక్కడున్న వయోవృద్ధుల పెదవులమీద చిరునవ్వు కనిపిస్తోంది. బహుశః వారు తమ తమ వైవాహిక జీవితాల తొలిదినాలు స్ఫురణకు తెచ్చుకుంటూ ఉండి ఉంటారు. కొందరు వయస్కుల ముఖాలలో ఈర్ష్య ప్రస్ఫుటంగానే కనిపిస్తోంది. మరి కొందరి కండ్లు కలలతో నిండినట్లున్నాయి. వారు బ్రహ్మచారులయి ఉండాలి. తమ భావిజీవితపు మధురక్షణాలను గురించి వారు తియ్యటి కలలు కంటూ ఉండాలి. మగవాళ్ళంత వెర్రిగా కాకపోయినా, ఆ పెట్టెలో ఉన్న ఆడవాళ్ళు కూడా ఆ దంపతులకేసి ఆసక్తితోనే చూస్తున్నారని చెప్పాలి.

ఈ హడావుడిలో మా రైలు కొవ్వూరు చేరిందన్న విషయమే మాకు తెలియదు. మా పెట్టెలోకి ఎక్కిన మరొక వ్యక్తి తాలూకు ఒత్తిడి మాకు తగిలి ఉండకపోతే మాకసలు ఆవిషయం తెలిసేదే కాదు — అంతగా ఆకర్షించగలిగారు ఆ దంపతులు అందరినీ.

అక్కడ దిగినవాళ్ళెవరూ లేకపోవటం చేత ఆ ముసలాయన చాలా ఇబ్బందిపడవలసి వచ్చింది లోపల ప్రవేశించటానికి. అయినా కాని ఆయన పట్టుదలతో లోపల ప్రవేశించగలిగారు. ఆయనను చూడగానే షష్టిపూర్తి చేసుకున్నవాడయి ఉంటాడని అర్థమవుతోంది. తెల్లని పంచె, లాల్చీ వేసుకుని పైన జరీకండువా వేసుకున్నారు. అవటానికి వృద్ధుడే అయినా — (వయస్సుచేత) — పైకి మాత్రం చాలా దృఢంగా కనిపిస్తున్నారు. కళ్ళల్లో మంచి చురుకుతనం ఉంది.

ఆయన ఆ ఇరుకులో నుంచోలేక పెట్టె అంతా కలయచూసి, "ఏమండీ! బాబూ! అలాగ వెడతారా? నన్ను వెళ్ళనిస్తారా?..." అని అడిగారు సూటిగా.

"సరే! వెళ్ళండి!" అని ఆయనకు అందరూ త్రోవ వదిలారు.

ఆ దంపతులు కూచున్న బల్లని సూచిస్తూ "అక్కడ అంత ఖాళీ ఉంటే అంతా ఇలా నిలబడి ఉండిపోయారేం?..." అని ప్రశ్నించాడాయన.

ఎవరూ జవాబు చెప్పలేదు. వెంటనే ఆయన తిన్నగా ఆ దంపతులున్న బల్లను సమీపించి 'ఆమె' కూచోగా బల్ల చివర మిగిలిన కొద్దిపాటి స్థలంలో కూచుని, ఆ సమీపంగా మరొక బెంచీమీద కూచున్న పరిచితునితో మాట్లాడటం ప్రారంభించారు. తాను చేసినపని మామూలుగా జరగవలసినదే అన్నట్లు.

అంతటితో ఆ దంపతులు ఊహాలోకాలను వదిలి ఈలోకంలోకి వచ్చారు. 'ఆమె' ఖంగారుపడి, సర్దుకుని, భర్తవైపుగా జరిగి, టాయిలెట్ పెట్టె తనకు ఆ ముసలాయనకు మధ్యగా ఉంచి, అదొక మోస్తరుగా భర్త వైపు చూసింది. 'అతను' కూడా చేసేదేమీ లేదని గ్రహించి, తను జరిగి భార్యకి కొంచెం స్థలం వదిలాడు. ఇద్దరూ అలా సర్దుకు కూచుని ఆ ముసలాయన కూచున్న వైపుగా చూశారు. ఆయన ఒక తలగడ మీద కూచున్నాడు. మరొక తలగడకు ఆనుకున్నాడు అది చూసి వారి ప్రాణం చివుక్కుమంది. కాని గత్యంతరం లేక మాటాడకుండా ఊరుకోవలసి వచ్చింది.

ఇదంతా చూస్తున్న వాళ్ళంతా చూస్తూనే నివ్వెరపోయారు. ముసలాయన సాహసానికి లోలోపలే అభినందించారు.

"అది! అలా ఉండాలి! అంతేగాని, మనలా చూస్తూ, ఆలోచిస్తూ ఉంటే అంతే!..." అన్నాడొకడు.

"ఆఁ!... ఆయన గనక సరిపోయింది! అదే మనలాంటి వాడైతేనా — పది మందీ కలిసి గడ్డి పెడుదురు..." అన్నాడొక యువకుడు అక్కసుతో.

"అందుకే వృద్ధులకి వాక్కు లెక్కువంటారు...అది ఆయనకి వయసు వల్ల వచ్చిన వాక్కు!..." అన్నాడు మరొకడు.

"అయితే మాత్రం అందరూ చెయ్యగలరా ఏమిటి? ఆయన మంచి సాహసి గనక గాని..." అని మరొకడు అర్థవంతంగా అంతకుముందునుంచీ తమతో పాటు నుంచుని ఉన్న వృద్ధులని సూచిస్తూ అన్నాడు.

"అసలు అందుకే ఆయన మొదటినుంచీ లోపలికి గెంటుకుంటూ వచ్చాడు. అసలు ఆయన చూపు మొదటినుంచీ ఆ ఖాళీమీదే ఉంది" అని ఇంకొకడు వ్యాఖ్యానించాడు.

"కాని తమాషా, ఆ దంపతులేమీ అనలేదేమిటయ్యా?" అని ఆశ్చర్యార్థకం ముఖం పెట్టాడొకడు.

"అందుకే 'ధైర్యే సాహసే'...అన్నారు పెదలు" అన్నాడు యువకుడు.

'అవునం'టే 'అవు'నన్నారు అందరూ. ఇంతలో గోదావరి స్టేషను వచ్చింది. మేం దిగాం. ముసలాయన కూడా దిగాడు. ఆ ఖాళీలో ఇంకో నలుగురు కూచున్నారు. తప్పనిసరిగా 'ఆమె' కిటికీవైపుకు మారవలసి వచ్చింది. భర్త ఇటువైపు మారాడు. మొత్తం ఆ బల్లమీద ఆరుగురు కూచున్నారు. దిగిన వాళ్ళం అందరం ఆ బల్లకేసి, దంపతులకేసి పదే పదే చూశాం. ఆ దంపతులు ముఖాలు అవతలవైపుకి త్రిప్పి కిటికీలోనుంచి బయటికి చూస్తున్నారు. ఆ బల్లమీద కూచున్నవారు ముసలాయన పట్ల కృతజ్ఞతా భావాన్ని ప్రకటించారు. ★

